# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 21-03-2016**

అమెరికాలో ఉన్న తెలంగాణ వాసులంతా అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని, సమైక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు సూచించారు. జూలై 1 నుంచి 3 వరకు చికాగొలో జరిగే అమెరికన్ తెలుగు అసోసియేషన్ 25వ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ ఎటిఎ (అటా) ఎక్జిక్యూటివ్ కమిటీ ప్రెసిడెంట్ సుధాకర్ పెర్కారి, ట్రస్టు మెంబర్ లక్ష్మణ్ అనుగు సోమవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్బంగా సిఎం వారితో కొద్దిసేపు సమావేశమయ్యారు.

అమెరికాలో తెలంగాణ వాసులు చాలమంది మంచి స్థితిలో వుండడం ఆనందకరమన్నారు. తెలంగాణ బిడ్డలు సంఘాల పేర విడిపోకుండా సమైక్యంగా వుండాలని సిఎం సూచించారు. అమెరికాలో వుండే తెలంగాణ వారి ఆర్థిక స్థితిగతులు, ఇతర పరిస్థితులపై సిఎం ఆరా తీశారు. బతుకుదెరువు కోసం అమెరికా వెళ్లిన తెలంగాణ వారు చాలా కొద్ది కాలంలోనే బాగా ఎదిగారనీ, 60 నుంచి 70 వేల అమెరికన్ డాలర్ల తలసరి ఆదాయం కలిగి వున్నారని సుధాకర్, లక్ష్మణ్ వివరించారు.

చెత్త సేకరణకు, పారిశుద్ధ్య నిర్వహణకు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడానికి అక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తున్న పద్ధతులను సిఎం అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నగరాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను సిఎం వివరించారు. ఉపాధి కల్పన కోసం, పౌర

సేవల కోసం అమలవుతున్న విధానాలను తెలుసుకున్నారు. అమెరికన్ తెలుగు సంఘం సమావేశాలు విజయవంతం కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**